

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

1

8 పేజీలు | శుక్రవారం | డిసెంబర్ 01,2023 | www.navatelangana.com

పోలింగ్ ప్రశాంతం

- ఆగని మందు సరఫరా
- మున్నూరులో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల మధ్య ఘర్షణ
- 70 శాతం కు పైగా పోలింగ్
- ఏళ్ల స్వాతంత్ర దేశంలోవె







నాగర్ కర్నూల్ జిల్లాలో 790076 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 70.83 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహబూబ్‌నగర్‌లో 73.70 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 353698 మంది పురుషులు 353983 మంది స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వనపర్తిలో 27 11 51 మంది పురుషులు 135 491 మంది స్త్రీలు ఓటు హక్కును వినియోగించు కున్నారు 72.6శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. నారాయణ పేటలో 2,31,896 మంది ఓటర్ల గాను 21 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. గద్వాలలో 73 .23 శాత మంది ఓటు హక్కును వినియోగించుకోగా 2,31,896 మంది ఓటర్లు ఉన్నారుపోలింగ్ ప్రశాంతం ఉప్పునుంతలలో పోలింగ్ బూతులలో సదుపాయాలు కరువు ఉన్నది. ఏజెంట్లకు కుర్చీలు లేక ఆలస్యం, తాగునీరు లేదు, ఫస్ట్ ఎయిడ్ సిబ్బంది లేరు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం రాయిచేడు గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ బూత్ లో విద్యుత్ సదుపాయం ఉన్న సరైన లైట్లు ఏర్పాటు చేయకపోవడంతో ఉదయం ఏడు, ఎనిమిది గంటల లోపు పోలింగ్ బూత్ లో చీకటి వాతావరణం గా ఏర్పడింది. ఓటర్లకు పార్టీల లోగోలు నెంబర్లు కనిపించక అయోమయానికి గురై తోచని స్థితిలో వృద్ధులు ఏదో ఒక నెంబర్ పై ఓటు వేశానేమో కొందరు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసి ఉంటే బాగుండు అని యువత, ప్రజలు చర్చించుకుంటున్నారు.సింబల్ కనిపిస్త లేవుఎక్కడైతే పోలింగ్ మిషన్ ఏర్పాటు చేశారో అక్కడ చీకటిగా ఉంది గుర్తులు సింబల్ కనిపిస్తా లేవు గ్రామ సిబ్బంది ఎలక్షన్ అధికారులు స్పందించి లైట్లు ఏర్పాటు చేయాలి.

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వివరాలు మధ్య పేజీలో.

ఓటుకు యువత ముందుజ



నవతెలంగాణ - తిమ్మాజిపేట

శాసనసభ స్థానాలకు జరిగిన ఎన్నికలలో 74శాతం పోలింగ్ నమోదు అయింది. 103 ఏళ్ల మల్లయ్య అనే శతాధిక వృద్ధుడు మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. తిమ్మాజిపేట మండలంలో 26 గ్రామ పంచాయతీలు ఉండగా 38 పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం శాసనసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా మండలంలోని పలు గ్రామాలలో ఓట్లు వేసేందుకు బారులు తీరారు. తిమ్మాజిపేట మండలంలో 20వేల 616 ఓటర్లు ఉండగా పోలింగ్ సందర్భంగా గురువారం 24371 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయా గ్రామాలకు నూతనంగా ఓటు హక్కు వచ్చిన యువతీ యువకులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి ఓటు వేశారు. బిఆర్ ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి నేరేళ్లపల్లి గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా డిసిసిబి డైరెక్టర్ యొక్క రఘునందన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో ఎమ్మెల్యే సొంత గ్రామాల్లో 90శాతం పోలింగ్ కాగా అతి తక్కువ పోలింగ్ ఎదిరేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. మండలంలోని మారేపల్లి గ్రామంలో ఈవీఎం మిషన్ మొరాయించడంతో గంట తర్వాత మరో ఈవీఎం మిషను ఏర్పాటు చేశారు. మండలంలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన మల్లయ్య 103 ఏళ్ల వయోవృద్ధుడు వీల్ చైర్ లో వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నాడు. గ్రామాలలో ఈవీఎం మిషన్లు నిదానంగా స్పందించడంతో ఓటింగ్ నెమ్మదిగా జరిగింది. వ్యవసాయ పొలాలకు వెళ్లాలనే ఉదేశంతో ఓటు వేసేందుకు ఉదయమే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు.

అభిమానం చాటుకున్న ఎంబిబిఎస్ విద్యార్థిని



పెద్దకొత్తపల్లి : మండల కేంద్రానికి చెందిన మెడికల్ షాప్ సోమిశెట్టి రజిత రాజ శేఖర్ రెండవ కూతురు సాత్విక తన చదువుకు ప్రోత్సహించి, సన్మానింనారు. నాలోపట్టుదలను పెంచిన ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి ఓటు వేసి అభిమానం చాటుకున్నని సాత్విక అన్నారు. తాను2005 లో ఇంటర్ మీడియట్ ర్యాంక్ సాధించినందుకు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తనను సన్మానించి ప్రోత్సహించారని బిఆర్ఎస్ ప్రభుత్వం అలాగే జిల్లా కేంద్రాలలో మెడికల్ కాలేజీను స్థాపించి నందుకు తనకు కరీంనగర్ లో ఎంబీబీఎస్ సీటు వచ్చిందని అందుకు కృతజ్ఞతల కరీంనగర్ నుంచి పెద్దకొత్తపల్లి వచ్చి తన ఓటును వేసి అభిమానాన్ని చాటుకున్నాని సాత్విక తెలిపారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలన

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండలంలో గురువారం అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఊరుకొండ మండలంలోని అన్ని గ్రామాల్లో 17,270 ఓట్లకు గాను 15,108 ఓట్లు పోలయ్యాయి. మండలంలో మొత్తం 87.48% ఓట్లు నమోదయ్యాయి. ఊరుకొండ మండల కేంద్రంతోపాటు బొమ్మరాశీపల్లి, జగబోయిన్ పల్లి గ్రామాలలో 6:30 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. రాచర్ల పల్లి గ్రామంలో గంటపాటు ఈవీఎంలు మొరాయించాయి. ఊరుకొండ మండలంలోని గుడి గాని పల్లి గ్రామంలో 1229 ఓట్లకు గాను 1032 ఓట్లు నమోదు అయ్యాయి. మాదారం గ్రామంలో 2569 ఓట్లకు గాను 2182 ఓట్లు నమోదు అయ్యాయి. జగబోయినపల్లి గ్రామంలో 1142 ఓట్లకు గాను 993 ఓట్లు నమోదు అయ్యాయి. బొమ్మరాసిపల్లి గ్రామంలో 1053 ఓట్లకు గాను 1002 ఓట్లు నమోదు అయ్యాయి. మండలంలో అత్యధికంగా బొమ్మరాజు పల్లి గ్రామంలో 95% ఓట్లు నమోదు కావడం గమనార్హం. రాంరెడ్డిపల్లి గ్రామంలో 1256 ఓట్లకు గాను 1132 ఓట్లు నమోదు అయ్యాయి. ఊరుకొండ మండల కేంద్రంలో 1130 ఓట్లకు గాను 990 ఓట్లు నమోదు అయ్యాయి. ముచ్చర్లపల్లి గ్రామంలో 1155 ఓట్లకు గాను 1002 ఓట్లు నమోదు అయ్యాయి. రేవల్లి గ్రామంలో 1645 ఓట్లకు గాను 1425 ఓట్లు నమోదు అయ్యాయి. రాచాలపల్లి గ్రామంలో 1648 ఓట్లకు గాను 1444 ఓట్లు నమోదు అయ్యాయి. ఊరుకొండ పేట గ్రామంలో 1690 ఓట్లకు గాను 1481 ఓటు నమోదు అయింది. నర్సంపల్లి గ్రామంలో 643 ఓట్లకు గాను 557 ఓట్లు నమోదు అయ్యాయి. జకినాలపల్లి గ్రామంలో 1191 ఓట్లకు గాను 1058 ఓట్లు నమోదు. రెవెన్యూ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది, ప్రత్యేక పోలీసు బలగాలు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆయా గ్రామాల ఓటర్లు, పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శుక్రవారం | డిసెంబర్ 01,2023 | www.navatelangana.com

ఓటు హక్కును వినియోగించుకున్న యువనేత అభిమన్యురెడ్డి

నవతెలంగాణ - రాజాపూర్



జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలోని చోక్కంపేట్ గ్రామ ంలో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న పార్టీ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చించోడ్ గిరిధర్ రెడ్డి , ఉమ్మడి దొడ్లపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ జయమల రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఓటుహక్కును వినియోగించుకున్నారు.

పోలింగ్ ప్రశాంతం



నవతెలంగాణ- హన్వాడ

మండలంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. కానీ ఓటర్లు ఉదయం 7 గంటల నుంచి భారీ సంఖ్యలో బారులు తీరారు. ఎన్నికల్లో ఓటర్లు అత్యధికంగా పాల్గొనేందుకు ఉత్సాహం చూపారు. కొన్ని గ్రామ పంచాయతీలో సాయంత్రం 6:30 వరకు పోలింగ్ కేంద్రంలో ఓటర్లు ఓటు నమోదు చేసుకున్నారు. కొత్తపేట గ్రామంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు ఇరు వర్గాల వారిని చదర గొట్టారు మండలంలో అన్ని గ్రామాలలో 85శాతం ఓట్లు పోలైనట్లు అధికారులు అంచనా వేస్తున్నారు పోలింగ్ దగ్గర కొన్ని సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. తాగునీరు లేక ఓటర్లకు ఇబ్బంది కలిగింది

గంటలకొద్ది పోలింగ్ కేంద్రాల్లో నిరీక్షణ



నవ తెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని రాఘవపూర్ గ్రామంలో పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో జనం బారులు తీరారు. ఒక్కొక్కరూ ఓటు వేయడానికి గంట నుంచి రెండు గంటల వరకు సమయం పట్టింది. నిర్లక్ష్యంగా వహించిన పోలింగ్ సిబ్బంది ఆకలితో ప్రజలు అలమటించారు.

ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి అనిరుద్ రెడ్డి

నవతెలంగాణ - రాజాపూర్



రాజాపూర్ మండల కేంద్రంలో రంగారెడ్డి గూడ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అనిరుద్ రెడ్డి గారు తన సొంత గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కు అనేది మనకు వజ్ర ఆయుధం లాంటిది కావున ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు.

ఓడిపోతామనే భయంతోనే దాడులు

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఓడిపోతామనే భయంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై బీఆర్ఎస్ నాయకులు దాడులకు దిగుతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీనివాసకాలనీలో టీజేఏసీ జిల్లా చైర్మన్ రాజేందర్ రెడ్డి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజ కవర్గంలో పోలింగ్‌బూత్ లో బోగస్ ఓటింగ్ జరుతుందని ఎన్నికల అధికారులకు తెలిపి బయటికి వచ్చినా రాజేందర్ రెడ్డి పై దాడులు చేయడం సరికాదన్నారు. ప్రజాస్వా మ్యబద్ధంగా ఇతర పార్టీకి పనిచేస్తే వారిపై కక్షకట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జిల్లాలో తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకొచ్చిన వ్యక్తిపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అన్నారు. రాజేందర్ రెడ్డి పై దాడిచేసిన సంఘటనను రూరల్ పోలీసే స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సీపీఎం, సీపీఐ, సీఐటీయూ నాయకులు కిల్లె గోపాల్, సురేష్, కురుమూర్తి మాట్లాడుతూ రాజేందర్ రెడ్డి పై జరిగిన దాడిని ఖండిసున్నట్లు తెలిపారు. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ 100, 101 పోలింగ్ బూతులలో గుర్తింపు కార్డులు చూడకుండా బోగస్ ఓటింగ్ జరుగుతందనే విషయాన్ని తెలుసుకొని వీటిని నిలిపివేయాలని ఎన్నికల అధికారులకు తెలియజేసి బయటకు వచ్చి నిలబడిన మరుక్షణమే నాపై దాడి చేసినట్లు తెలిపారు. నాపై దాడిచే సిన వ్యక్తిపై, అతడిని ప్రోత్సహించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు హనీఫ్ అహ్మద్, సాయిబాబా, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ మండలంలో ముగిసిన ఎన్నికలు

- రాచాలపల్లిలో గంట పాటు మొరాయించిన ఈవీఎంలు
- మూడు గ్రామాల్లో ఆరున్నర గంటల వరకు పోలింగ్
- మండలంలో 87.48 శాతం పోలింగ్
- పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండలంలో గురువారం అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఊరుకొండ మండలంలోని అన్ని గ్రామాల్లో 17,270 ఓట్లకు గాను 15,108 ఓట్లు పోలయ్యాయి. మండలంలో మొత్తం 87.48శాతం ఓట్లు నమోదయ్యాయి. ఊరుకొండ మండల కేంద్రంతోపాటు బొమ్మరాశీపల్లి, జగబోయిన్



పల్లి గ్రామాలలో 6:30 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. రాచర్ల పల్లి గ్రామ ంలో గంటపాటు ఈవీ ఎంలు మొరా ం ు ు ం చా ం ు ు . ఊ ర ు కొ ం డ మండలంలోని గుడి గాని పల్లి గ్రామంలో 1229 ఓట్లకు గాను 1032 ఓట్లు నమోదు అయ్యాయి. మాదారం గ్రామంలో 2569 ఓట్లకు గాను 2182 ఓట్లు నమోదు అయ్యాయి. జగబోయినపల్లి గ్రామంలో 1142 ఓట్లకు గాను 993 ఓట్లు నమోదు అయ్యాయి. బొమ్మరాసిపల్లి గ్రామంలో 1053 ఓట్లకు గాను 1002 ఓట్లు నమోదయ్యాయి. మండలంలో అత్యధికంగా బొమ్మరాజు పల్లి గ్రామంలో 95శాతం ఓట్లు నమోదు కావడం గమనార్హం. రాంరెడ్డిపల్లి గ్రామంలో 1256 ఓట్లకు గాను 1132 ఓట్లు నమోదయ్యాయి. ఊరుకొండ మండల కేంద్రంలో 1130 ఓట్లకు గాను 990 ఓట్లు నమోదయ్యాయి. ముచ్చర్లపల్లి గ్రామంలో 1155 ఓట్లకు గాను 1002 ఓట్లు నమోదయ్యాయి. రేవల్లి గ్రామంలో 1645 ఓట్లకు గాను 1425 ఓట్లు నమోదయ్యాయి. రాచాలపల్లి గ్రామంలో 1648 ఓట్లకు గాను 1444 ఓట్లు నమోదయ్యాయి. ఊరుకొండ పేట గ్రామంలో 1690 ఓట్లకు గాను 1481 ఓటు నమోదు అయింది. నర్సంపల్లి గ్రామంలో 643 ఓట్లకు గాను 557 ఓట్లు నమోదు అయ్యాయి. జకినాలపల్లి గ్రామంలో 1191 ఓట్లకు గాను 1058 ఓట్లు నమోదు. ఇప్పపహాడ్ గ్రామంలో 917 ఓట్లకు గాను 810 ఓట్లు నమోదు అయ్యాయి. మండలంలో మొత్తం 17, 270 ఓట్లకు గాను 15,108 ఓట్లు నమోదయ్యాయి. ఎన్నికల పోలింగ్ సందర్భంగా టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి ఊరుకొండ, ఊరుకొండ పేట, రామ్ రెడ్డి పల్లి గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్నికల పోలింగ్ అధికారులు, సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది, ప్రత్యేక పోలీసు బలగాలు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆయా గ్రామాల ఓటర్లు, తదితరులు పాల్గొన్నారు.











నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
గద్వాల,నారాయణపేట
శుక్రవారం | డిసెంబర్ 1 , 2023 | www.navatelangana.com

71శాతం పోలింగ్



కోస్గి : కొడంగల్ నియోజకవర్గంలోని శాసనసభ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యా నాయక్ తెలిపారు. నియోజకవర్గంలోని 8 మండలాల్లో 2,31000 ఓటర్లు ఉన్నారు. వీరిలో 71 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో, బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి కోస్గి మండల పరిధిలోని మిర్జాపూర్ గ్రామంలో, బీజేపీ అభ్యర్థి బంటు రమేష్ కోస్గి మున్సిపాలిటీలోని బాలుర ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పోలింగ్ ప్రశాంతం

నారాయణపేట జిల్లా కేంద్రంలో 66.13 శాతం పోలింగ్



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రంలో గురువారం సాధారణ అసెంబ్లీ ఎన్నికలు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. నారాయణపేటలో సాయంత్రం 5 గంటల వరకు 66.13శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు మధ్య ఎన్నికలు జరిగాయి. పోలింగ్ సరళని ఎన్నికల అధికారి కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో ప్రశాంతంగా ఓటు హక్కును ప్రజలు వినియోగించుకున్నారు. కోటకొండ గ్రామంలో 85శాతం పోలింగ్ నమోదైంది. మొదటిసారిగా ఓటు హక్కు కలిగిన యువకులు ఆకుల భరత్ ముదిరాజ్ తదితరులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. బందోబస్తులో వివిధ రాష్ట్రాలకు చెందిన పోలీసులు, పోలీసు బలగాలు పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రాల దగ్గరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్. రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

మరికల్ మండలంలో..



మరికల్ : 2024 అసెంబ్లీ ఎన్ని కలలో భాగంగా నారాయణపేట జిల్లా మరికల్ మండలంలో గురువారం పోలింగ్ నిర్వహించారు. మరికల్ మండల కేంద్రంలో బూత్‌ల వారీగా ఉర్దూ మీడియం జెడ్పీహెచ్ఎస్‌లో ఐదు బూత్‌లు ఏర్పాటు చేశారు. జిల్లా పరి షత్ హై స్కూల్ లో స్త్రీలు, పురుషులకు మూడు బూత్‌లు ఏర్పాటు చేశారు. మరికల్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట, వెంకటాపూర్, పూసల్ పాడు, అప్పంపల్లి, ఇబ్రహీంపట్నం, పసుపుల,ఎలి గండ్ల తదితర గ్రామాల్లో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



ఊట్కూర్ : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లాలో పోలీస్ అబ్జర్వర్ డీఐజీ ధ్రువ్ మండలంలోని మొగ్దుంపుర్, బిజ్వార్, పులిమామిడి తదితర గ్రామాలలోని పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలీస్ అధికారులకు భద్రతాపరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

అలంపూర్ : అలంపూర్ నియోజకవర్గంలో పురుషులు లక్ష 17వేల 850 మంది, స్త్రీలు లక్ష 20వేల 81మంది మొత్తం రెండులక్షల 37వేల 938 మంది ఓటర్లు ఉన్నారు. గురువారం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించిన పోలింగ్‌లో నియోజకవర్గంలోని 290 పోలింగ్ కేంద్రాల్లో 76.16 శాతం ఓట్లు నమోరైనట్లు రిటర్నింగ్ అధికారి చంద్రకళ తెలిపారు. పోలింగ్ స్టేషన్లో వృద్ధులు, వికలాంగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను అధికారులు వీల్ చైర్ లను ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్ కుటుంబ సమేతంగా అయిజ మండల పరిధిలోని చిన్నతాండ్రపాడులో ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడు ఉండవల్లి మండల పరిధిలోని పుల్లూరులో ఓటు


గట్టులో..

హక్కును వినియోగించుకున్నారు. ఆయా పార్టీల నుంచి పోటీ చేసిన అభ్యర్థులు నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

మల్దకల్ : మండలంలోని ఆయా గ్రామాలలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ గురువారం జరిగిన సాధారణ ఎన్నికలలో పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు జరిగింది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. అక్కడక్కడ ఏ మిషన్లో సాంకేతిక లోపంతో కొంత ఇబ్బందులు కలగజేసిన అధికారులు అప్రమత్తమై వాటిని సరి చేయడంతో పోలింగ్ మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి 53శాతం పోలింగ్ నమోదైంది. ఆయా పార్టీల అభ్యర్థులు కృష్ణమోహన్ రెడ్డి, సరిత, రంజిత్ కుమార్ తదితరులు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. కూలిగేపల్లి ,ఉలిగేపల్లి , మద్దెల బండ , తాటికుంట తదితర గ్రామాలలో ఈవీఎంలు కొంత మొరాయించడంతో పోలింగ్ మందకోడిగా జరిగింది. సాయంత్రం ఐదు గంటలైన భారీ సంఖ్యలో ఓటర్లు నీరిక్షించి ఓటుహక్కును వినియోగించుకున్నారు. బిజ్వరం గ్రామంలో ఐదు గంటల తర్వాత కొందరు ఓటర్లు రాగా అధికారులు అనుమతించలేదు. గ్రామంలో ఐదు గంటల్లోపు దాదాపు 20 మంది ఓటర్లు కాంపౌండ్ లోపలికి వెళ్లారు. కాంపౌండ్ లోపలికి వచ్చిన ఓటర్లందరికి ఓటు వేసే అవకాశాన్ని అధికారులు కల్పించారు. వృద్ధులు, వికలాంగులు, వాలంటీర్లు



ఉండవల్లిలో..

ప్రత్యేక సేవలు అందించారు. ఎలాంటి ఘర్షణలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

ఉండవల్లి : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గురువారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలోని 13 గ్రామ పంచాయతీలోని పోలింగ్ కేంద్రాల్లోనూ ఎన్నికల నిబంధనల మేరకు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అధికారులు పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లు తమ ఓటుహక్కును వినియో గించుకున్నారు. మండలంలో 85 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఉండవల్లి మండలంలోని త్రాగుటూరు ఓటర్లు షేర్ పల్లి గ్రామంలో పోయి కాలినడకతో వెళ్లి ఓట్లు వేసే పరిస్థితి ఏర్పడింది. అధికారుల అలసత్వం మూలంగా షేర్‌పల్లి ప్రవటూరు ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

మానవపాడులో మండలంలో..

మానవపాడుమండలంలో 83శాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఎన్నికల నిబంధన ప్రకారం


ధరూర్‌లో..

144 సెక్షన్ అమలు చేసి పోలింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించారు.

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించారు. మండలంలో 75శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల దగ్గర భారీ బందోబస్తు ఏర్పాటుచేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగిసింది.

గట్టు : మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. చాగదోన గ్రామంలో చిన్నపాటి ఘర్షణతో చోటుచేసుకున్నప్పటికీ పలువురి జోక్యంతో సద్దుమణిగింది. ఇందువాసి గ్రామంలోని కొత్తగా మొబైల్ క్యాంపు ఏర్పాటు చేశారు. పోలింగ్‌కేంద్రంలోని మొబైల్ ఫోన్‌లను అనుమతించలేదు. ప్రతి గ్రామంలో 80శాతానికి పైన పోలింగ్ నమోదైంది.

పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే

గట్టు మండలంలోని చాగదోన బలిగెర హిందువాసి, బాయిలగూడెం , గట్టు , ఆలూరు తదితర గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సంద ర్శించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంబడి గట్టు ఎంపీపీ విజయ్ కుమార్, జెడ్పీటీసీ భాష శ్యామల హనుమంత నాయుడు, బీ ఆర్ఎస్ మండలం సీనియర్ నాయకుడు మునిచంద్రగౌడ్, సర్పంచ్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.


అలంపూర్‌లో..


గట్టులో..


మల్దకల్‌లో..


అచ్చంపేటలో కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ


జడ్చర్లలో కాంగ్రెస్ అభ్యర్థి అనిరుద్‌రెడ్డి

పోలింగ్ ప్రశాంతం

- ఆగని మందు సరఫరా
- మున్నూరులో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల మధ్య ఘర్షణ
- 70 శాతం కు పైగా పోలింగ్
- ఏళ్ల స్వాతంత్ర దేశంలో మొదటిసారి ఓటేసిన ఆదివాసీలు



నవ తెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లాలో 790076 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 70.83 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహబూబ్‌నగర్‌లో 73.70 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 353698 మంది పురుషులు 353983 మంది స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వనపర్తిలో 27 11 51 మంది పురుషులు 135 491 మంది స్త్రీలు ఓటు హక్కును వినియోగించు కున్నారు 72.6శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. నారాయణ పేటలో 2,31,896 మంది ఓటర్ల గాను 21 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. గద్వాలలో 73 .23 శాత మంది ఓటు హక్కును వినియోగించుకోగా 2,31,896 మంది ఓటర్లు ఉన్నారు

76 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో మొన్నటి వరకు నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల ఏజెన్సీ లోతట్టు ప్రాంతంలో జీవిస్తున్న ఆదివాసి చెంచు గిరిజనులు ఏనాడు స్థానికంగా ఓటు హక్కు వినియోగించుకోలేదు. జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ప్రజలకు అందుబాటులో ఓటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అందుకు అనుగుణంగా నల్లమల లోతట్టు ప్రాంతంలోని లింగాల అమ్రాబాద్ మండలం పరిధిలో ఉన్న ఫరహాబాద్, పుల్లాయపల్లి, మల్లా పూర్, ఈర్లపెంట, సంగిడి గుండాల, మేడి మల కల తది తర గూడా లలో 9 పోలింగ్ బూత్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

స్వాతంత్రం వచ్చిన తర్వాత మొన్నటి వరకు స్థానికంగా ఆదివాసి చెంచు గూడాలలో ప్రభుత్వాలు స్థానికంగా ఓటు సౌకర్యం కల్పించలేదు. ప్రస్తుతం నేడు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మాకు స్థానికంగా ఓటు స్వేచ్ఛగా చేసుకుని సౌకర్యం కల్పించిన కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు."

దబ్బు మద్యం విచ్చలవిడిగా సరాఫరా...

బుధవారం రాత్రి నుండి గురువారం తెల్లవారుజాము వరకు టిఆర్ఎస్ నాయకులు విచ్చలవిడిగా డబ్బులును సరఫరా చేశారు. మద్యం ఏరులై పారింది. అనేకచోట్ల డబ్బును ఓటర్లకు అందజేస్తుంటే కాంగ్రెస్ నాయకులు ప్రత్యక్షంగా పట్టుకున్నారు. అచ్చంపేట నియోజకవర్గం నల్లమల ప్రాంతంలోని మననూరులో ఉదయం డబ్బులు ఎరా చూపితే కాంగ్రెస్ నాయకులు అడ్డగించారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ప్రధానంగా పోలీసులే దగ్గరుండి మద్యం డబ్బులను సరఫరా చేశారన్న విమర్శలు ఉన్నాయి. అయినా ఉమ్మడి జిల్లాలో వివిధ సర్వేల ప్రకారం ప్రతిపక్ష పార్టీకే అనుకూలమైన వాతావరణం ఉందని తెలుస్తోంది.


కొల్లాపూర్‌లో హర్షవర్ధన్‌రెడ్డి


గద్వాలలో బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి


నాగర్‌కర్నూల్‌లో నాగం జనార్ధన్ రెడ్డి


అచ్చంపేట రూరల్ వద్ద గువ్వల బాలరాజ్


హన్వాడలో..బారులు


వనపర్తిలో వృద్ధిరాలిని తీసుకేళ్తున్న ఎన్నికల సిబ్బంది


వనపర్తిలో కలెక్టర్ పరిశీలన


నాగర్‌కర్నూల్‌లో చింతల జగదీష్


వనపర్తిలో నిరంజన్‌రెడ్డి


వనపర్తిలో మెఘారెడ్డి


జడ్చర్లలోలక్ష్మారెడ్డి,కూతురు,కుమారుదు


కొల్లాపూర్‌లో జూపల్లి..


అలంపూర్‌లో సంపత్‌కుమార్ ..


బాలానగర్‌లో 80 ఏండ్ల వృద్ధురాలు ..


కల్వకుర్తిలో కసిరెడ్డి...


మహబూబ్‌నగర్ జిల్లా మంచన్‌పల్లిలో యువకులు


తిమ్మాజీపేటలో మర్రి జనార్ధన్‌రెడ్డి


బందోబస్తీలో.. పోలీసులు


పెద్దకొత్తపల్లిలో ఎంపీపీ

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

6

నాగర్ కర్నూల్

శుక్రవారం | డిసెంబర్ 01 2023 | www.navatelangana.com

ప్రశాంతంగా శాసనసభ ఎన్నికల పోలింగ్

నవతెలంగాణ- వెల్దండ



వెల్దండ మండలంలోని కొట్ర , చేరుకుర్, అజిలాపూర్ తదితర గ్రామాలల్లో రాత్రి వరకు కొనసాగిన పోలింగ్ మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలలో గురువారం శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి , ఉమ్మడి వెల్దండ మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో చల్లా వంశీచందర్ రెడ్డి, వెల్దండ మండలం చౌదర్పల్లిలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఓటర్లు తమకు కేటాయించిన పోలింగ్ బూత్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. .మండలంలోని కొన్ని గ్రామాలలో రాత్రి వరకు పోలింగ్ కొనసాగిందన్నారు.

4న ఉచిత కంటి శిబిరం

నవ తెలంగాణ- కందనూలు

జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో డిసెంబర్ నెల సోమవారం ఉదయం 9 గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పోరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి,ఎనుగొండ, మహబూబ్ నగర్ కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు.రోగులకు జిల్లా ఆస్పత్రిలోఉచితంగా రక్త పరీక్షలు,సాధారణ పరీక్షలు,కరోణ పరీక్షలు ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు.శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు,ఓటర్ కార్డ్,లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు.రోగులకు పై పరీక్షలు అన్ని కూడా ఒకరోజు ముందే చేయించుకుని,కంటి ఆపరేషన్ కు అర్హులై ఉంటేనే పంపబడును.మరిన్ని వివరాలకు 9440 454284,8106333324 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

చీకట్లో పోలింగ్

- **పోలింగ్ బూత్‌లలో సదుపాయాలు కరువు**



నవతెలంగాణ - ఉప్పునుంతల

ఏజెంట్లకు కుర్చీలు లేక ఆలస్యం, తాగునీరు లేదు, ఫస్ట్ ఎయిడ్ సిబ్బంది లేరు,ఏడు దాటిన పోలింగ్ బూత్‌లు 200 మీటర్లకు పోయని ముగ్గు,పోలింగ్ బూత్‌ల దగ్గర ఏర్పాట్లు నామ మాత్రమే,నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం రాయిచేడు గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకునే పోలింగ్ బూత్ లో విద్యుత్ సదుపాయం ఉన్న సరైన లైట్లు ఏర్పాటు చేయకపోవడంతో ఉదయం ఏడు, ఎనిమిది గంటల లోపు పోలింగ్ బూత్ లో చీకటి వాతావరణం గా ఏర్పడిందన్నారు. ఓటర్లకు పార్టీల లోగోలు నెంబర్లు కనిఎంచక అయోమయానికి గురై తోచని స్థితిలో వృద్ధులు ఏదో ఒక నెంబర్ పై ఓటు వేశానేమో కొందరు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసి ఉంటే బాగుండని యువత, ప్రజలు చర్చించుకుంటున్నారు.

సింబల్ కనిపించడం లేవు..

ఎక్కడైతే పోలింగ్ మిషన్ ఏర్పాటు చేశారో అక్కడ చీకటిగా ఉంది గుర్తులు సింబల్ కనిపిస్తాలేవని గ్రామ సిబ్బంది ఎలక్షన్ అధికారులను రాయిచెడు గ్రామస్తుడు గోరటి శ్రీనివాసులు, .కోరారు. ఆయన స్పందించి లైట్లు ఏర్పాటు చేశారు. వృద్ధులకు కనిపించక ఐదు నిమిషాల పాటు ఏమి తోయక ఆందోళనకు గురయ్యారు. ఎలక్షన్ నిర్వహించే అధికారులను లైట్లు ఏర్పాటు చేయాలని అడుగుతే లైట్లు వేస్తే ఫెయిల్ అయితదని అంటున్నారు. లైట్లు మీరే ఏర్పాటు చేసుకోవాలి అన్నారు

ముగిసిన పోలింగ్

నవతెలంగాణ-కోడేరు

కోడేరు మండలంలో పోలింగ్ ముగిసింది. గురువారం నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 82శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరు సాధ్యమైనంతవరకు విజయవంతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. అయితే మండలంలోని అక్కడక్కడ స్వల్ప ఘర్షణలు జరిగాయి. అయినప్పటికీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

ప్రశాంతంగా ఎన్నికల ముగింపు



నవతెలంగాణ - తిమ్మాజిపేట

శాసనసభ స్థానాలకు జరిగిన ఎన్నికలలో 74 శాతంపోలింగ్ నమోదు అయింది.103 ఏళ్ల మల్లయ్య అనే శతాధిక వృద్ధుడు మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. తిమ్మాజిపేట మండలంలో 26 గ్రామ పంచాయతీలు ఉండగా 38 పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం శాసనసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా మండలంలోని పలు గ్రామాలలో ఓట్లు వేసేందుకు బారులు తీరారు. తిమ్మాజిపేట మండలంలో 20వేల 616 ఓటర్లు ఉండగా పోలింగ్ సందర్భంగా గురువారం 24371 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయా గ్రామాలకు నూతనంగా ఓటు హక్కు వచ్చిన యువతీ యువకులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి ఓటు వేశారు. బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి నేరేళ్లపల్లి గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా డిసిసిబి డైరెక్టర్ యొక్క రఘునందన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో ఎమ్మెల్యే సొంత గ్రామాల్లో 90శాతం పోలింగ్ కాగా అతి తక్కువ పోలింగ్ ఎదిరేపల్లి గ్రామంలో చోటు చేసుకున్నది. మండలంలోని మారేపల్లి గ్రామంలో ఈవీఎం మిషన్ మొరాయించడంతో గంట తర్వాత మరో ఈవీఎం మిషను ఏర్పాటు చేశారు. మండలంలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన మల్లయ్య 103 ఏళ్ల వయోవృద్ధుడు వీల్ చైర్ లో వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నాడు గ్రామాలలో ఈవీఎం మిషన్లు నిదానంగా స్పందించడంతో ఓటింగ్ నెమ్మదిగా జరిగింది. వ్యవసాయ పొలాలకు వెళ్లాలనే ఉదేశంతో ఓటు వేసేందుకు ఉదయమే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు.

పెద్దకొత్తపల్లి; కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దకొత్తపల్లి మండలంలోని 23 గ్రామపంచాయతీలో జరిగిన ఎన్నికలు శాంతంగా ముగిశాయి.2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో మరియు ఆమ్లెట్ గ్రామ%శీ% బాచారం కలిపి మొత్తం ఓటర్లు 5%శీ%48 ఓటర్ల గాను 3791 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 92 శాతం ఫోల్ అయ్యాయి. భూతుల వారిగా చూస్తే 16వ బూతులు 1181 గాను 896 మంది ఓటర్లు , 17వ బూతులో 1255 గాను 970 పోల్ అయ్యాయి. 18 వ బూతులో 404 ఓట్లకు గాను 362 పోల్ అయ్యాయి, 19వ బూతులో 1292 ఓట్లకు గాను 871 పోల్ అయ్యాయి, 20వ బూతులో 916 ఓట్లకు గాను, 692 ఓట్లు పోలయ్యాయి.

తాడూరు; మండల లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు యారా రమేష్ మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి మర్రి జనార్ధన్ రెడ్డికి ఓటు వేసి మూడవ తేదీన ఎమ్మెల్యేగా గెలుపొందుతున్నటువంటి మరి కి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బాలకృష్ణ మల్లేష్ గౌరీ కుమార్ శీను పరశురాములు రాజు శంకర్ సాయిలు తదితరులున్నారు



చెంచులు తొలి ఓటు

- **నల్లమల్ల అటవీ ప్రాంతంలోని 9 పోలింగ్ కేంద్రాలు**
- **జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞాతలు తెలిపిన చెంచు**
- **75 శాతం ఓటు హక్కును వినియోగం**
- **పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లుపై చెంచు ఓటర్ల హర్షం**



అచ్చంపేట రూరల్;నల్లమల అటవీ ప్రాంతంలో జీవనం గడుపుతున్న చెంచు గిరిజనులు తొలిసారి ఓటు హక్కు వినియోగించు కోవడానికి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్ కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకోవడంపై చెంచులు హర్షం వ్యక్తం చేశారు.చెంచుపెంటల్లో నూతనం గా ఏర్పాటు చేసిన తొమ్మిది పేలింగ్ కేంద్రాల పరిధిలోని చెంచు ఓటర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ..... గతంలో దూర ప్రాంతంలోని పోలింగ్ కేంద్రాలకు 25 కి.మీ.దూరం వరకు కాలినడకన వెళ్లాల్సి రావడంతో అం తగా ఆసక్తి చూపేవారం కాదని వారు తెలిపారు.చెంచు లు పూర్తి స్థాయిలో ఓటు హక్కును వినియోగించు కునేలా వారు నివాసం ఉంటున్న ప్రదేశంలోనే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. **ఈ సందర్భంగా వారు ఎన్నికల సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.** లింగాల మండలంలో ఏడు,అమ్రాబాద్ మండలంలో రెండు కొత్త పోలింగ్ కేంద్రాలను అటవీ ప్రాంతంలోని చెంచు పెంటల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లోని చెంచు ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఉదయ్ కుమార్ చెంచు ఓటర్లకు ప్రత్యేక చొరవ తీసుకొని చెంచు ఓటర్లందరూ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాటు చేశారు.అందుకు ఎన్నికల సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులను తాత్కాలికంగా ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ప్రక్రియను రికార్డ్ చేయించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.చెంచుపెంటల్లో తొలిసారి ఏర్పాటు చేసిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా కొనసాగడంపై జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఎన్నికల సిబ్బందిని, ఓటు హక్కు వినియోగించుకున్న చెంచు ఓటర్లను అభినందించారు

ముగిసిన పోలింగ్

- **ఓటర్లకు,ఎన్నికల యంత్రాంగానికి ధన్యవాదాలు**
- **జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్**



నవతెలంగాణ- వనపర్తి :

వనపర్తి నియోజకవర్గంలో గురువారం నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ చాలా ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వనపర్తి నియోజక వర్గంలో 296 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించగా దాదాపు 77.54 శాతం ఓటింగ్ పోల్ అయినట్లు తెలిపారు. పోలింగ్ సామరస్యంగా ప్రశాంతంగా జరగటంలో సహకరించిన నియోజకవర్గ ప్రజలు, ఎన్నికల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఇతర ప్రాంతం నుండి వచ్చిన భద్రతా దళాలు, జిల్లా యంత్రాంగానికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



వనపర్తి : సాధారణ ఎన్నికల్లో భాగంగా వనపర్తి నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ గురువారం విస్తృతంగా తనిఖీలు చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉర్దూ మీడియంలోని 103,104 పోలింగ్ కేంద్రాలు, హరిజనవాడలోని 108,107, 101, 112, 113 పోలింగ్ కేంద్రా లను,తనిఖీ చేస్తూ పోలింగ్ సరళిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఎలాంటి సమ స్యలు తలెత్తకుండా సజావుగా పారదర్శకంగా పోలింగ్ జరిగేల చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేశ్ మిశ్రాతో కలిసి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలోని 130,131,133 పోలింగ్ కేంద్రాలు, కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయంలోని 134,132 డిప్యూటీ ఇంజనీర్ కార్యాలయంలోని 127 పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ సందర్శించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ తీరును అడిగి తెలు సుకుని,పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలింగ్ సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, కట్టుదిట్టమైన గట్టి బందోబస్తు ఉండాలని సంబంధిత పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



వీపనగండ్ల : మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాలను జిల్లా అడిషనల్ ఎస్పీ రాందాస్ తేజ పరిశీలన చేశారు. పోలింగ్ కేంద్రా ల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియో గించుకోవాలని సూచించారు సమస్యాత్మక గ్రామాలలో గట్టి బందోబస్తు నిర్వహించడం జరిగిందని, ఎవరైనా అవాంఛనీయ సంఘటనలు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వీపనగండ్ల ఎస్సై రవి ప్రకాష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైవర్ నిర్లక్ష్యంతో.. వ్యక్తికి గాయాలు



వీపనగండ్ల : డ్రైవర్ నిర్లక్ష్యంతో వ్యక్తికి గాయా లైన సంఘటన వీపన గండ్ల మండల కేంద్రంలో గురువారం చోటు చేసు కుంది. స్థాని కులు తెలిపిన వివరాల ప్రకా రం.. మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రం దగ్గర 16వ రూట్ ఎన్నికల సెక్టరల్ అధికారి రవి నారాయణ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. అధికారి పోలీస్ స్టేషన్లోకి వెళ్లిన అనం తరం బయట ఉన్న వాహనం డ్రైవర్ నిర్లక్ష్యంతో గ్రామానికి చెందిన దయ్యపు నరసింహ వ్యక్తికి వాహనం తగలడంతో తీవ్రంగా గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని వనపర్తి ఏరి యా ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. దీంతో గ్రామ స్తులు ఉద్రిక్తతకులోనై వాహనాల అద్దాలు ధ్వంసం చేశారు. దీంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. పోలీసులు అప్రమత్తమై అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

వనపర్తి ఓటర్లకు ధన్యవాదాలు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి : సాధారణ ఎన్నికల్లో భాగంగా.. వనపర్తి అసెంబ్లీ నియో జకవర్గానికి జరిగిన ఎన్నికల్లో పాల్గొన్న ఓటర్లందరికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి,రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఎన్ని కల పోలింగ్ ముగిశాక గురువా రం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఏ ప్రజా స్వామ్య సమాజ లోనైనా ఓటు హక్కు అనేది ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. ఇది మన ప్రజాస్వా మ్యానికి మూల స్తంభం అని గుర్తు చేశారు. పౌరులు తమను ఎవరూ పరిపాలిం చాలో చెప్పడానికి ఓటు హక్కు వీలు కల్పిస్తుందన్నారు. ఓటు వేయగల సామర్థ్యం అనేది ఒక హక్కు మాత్రమే కాదని, బాధ్య తని పేర్కొన్నారు. ఎందుకంటే ఇది పౌరులందరి వాణిని వినిపిం చేలా, వారి ప్రయోజనాలకు ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహించే లా చేస్తుందని తెలిపారు. ఓటు హక్కు అనేది ఒక ప్రత్యేక హక్కు మాత్రమే కాదని, మానవ ప్రాథమిక హక్కు అని,ఇది యూని వర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూ మన్ రైట్స్ (1948),పౌర,రాజకీయ హక్కులపై అంతర్జా తీయ ఒడంబడిక (1966) ద్వారా రక్షించ బడిందని పేర్కొన్నారు. రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికల సందర్భంగా గురువారం నిర్వహించిన పోలింగ్లో వనపర్తి నియోజకవర్గంలో ఓటుహక్కు వినియోగించుకున్న ప్రతి ఓటరుకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

ప్రశాంతగా ముగిసిన పోలింగ్

- ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు ప్రముఖులు
- ఓటుహక్కును వినియోగించుకున్న కలెక్టర్, ఎస్పీలు
- వీపనగండ్లలో 90.3 శాతం ఓటింగ్
- ఆత్మకూర్లో ఆలస్యంగా ప్రారంభమైన పోలింగ్

నవతెలంగాణ- వనపర్తి : అసెంబ్లీ నియోజకవర్గానికి గురువారం నిర్వహించిన సాధారణ ఎన్నికల్లో భాగంగా పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. ముఖ్యంగా వివిధ పార్టీల నుంచి, ఇండిపె ండెంట్గా బరిలో ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థులు, కలెక్టర్ ఎస్పీలు తమ ఓటు వేశారు. వనపర్తి నియోజకవర్గానికి ప్రస్తుతం ప్రాతినిథ్యం వహిస్తున్న తాజా, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసం నుంచి కుటుంబ సభ్యులతో కలిసి వనపర్తి పాన్గల్ రహ దారిలోని బాలికల ఉన్నత పాఠశాలలోని 119 బూత్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో పాటు వారి సతీ మణి సింగిరెడ్డి వాసంతి ఓటు వేశారు. నియోజకవర్గంలోని పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూడి మేఘారెడ్డి తన స్వగ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే బీజెపి అభ్యర్థి అనుజ్ఞ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులు తమ స్వస్థలాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ముచ్చటగా మూడోసారి అధికారంలోకి..

రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రానుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి ఎనలేనిదని చెప్పారు. వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్మించిన కార్యాలయాలు, ఆసుపత్రులు, రహదారులు, ఉన్నత విద్యాసంస్థలు, కళాశాలలు, విద్యాలయాలు ప్రజల కళ్ల ముందు ఉన్నాయని, ఈ అభివృద్ధి పనులే తన విజయానికి సోపానాలని చెప్పారు. నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించి, అభిమానిస్తారని సంపూర్ణ విశ్వాసం తనకున్నదని చెప్పారు. దశాబ్దాల కాలం చూడని అభివృద్ధి చేసి చూయించానని అభిప్రాయపడ్డారు.



ఓటుహక్కును వినియోగించుకున్న కలెక్టర్, ఎస్పీ

తెలంగాణ రాష్ట్రంలో గురువారం మీరు ఎంచిన



సాధారణ ఎన్నికల్లో భాగంగా వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిగా పనిచేస్తున్న తేజస్ నందలాల్ పవార్ జిల్లా కేంద్రం మర్రికుంటలోని 165వ పోలింగ్ కేంద్రంలో తన ఓటు ను వినియోగించుకున్నారు. అలాగే జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహిస్తున్న రక్షిత కృష్ణమూర్తి వనపర్తి పట్టణం మర్రికుంటలోని 165 వ పోలింగ్ కేంద్రంలో తన ఓటు ను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ లు మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ తప్పకుండా తమ ఓటు హక్కు ను వినియోగించు కోవాలన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటుహక్కు వజ్రాయుధం అని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి వచ్చే వారు నిబంధనలు పాటించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి సహకరించాలని వారు కోరారు.

వీపనగండ్ల : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వీపన గండ్లలో 90 . 3 శాతం నమోదైనట్లు మండల ఎన్నికల అధికారి పేర్కొన్నారు . మండలంలో 14 గ్రామ పంచా యతీల గాను 2 8 బూతుల గాను 22753 ఓటర్లకు 20543 మంది దాంట్లో పురుషులు 10573, స్త్రీలు 99 71 మంది ఓటు హక్కును వి ని యో గి ంచుకోవడం జరిగిం ది. 90.3 శాతం



నమోదైనట్లు పేర్కొ న్నారు. ఎన్నికలు ప్రశాం త వాతా వ రణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకోవడం జరిగిందన్నారు.

ఆత్మకూరు : అమరచింత పట్టణాలతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శాసనసభ ఎన్నికల ప్రశాం తంగా జరిగాయి. ఆత్మకూరు మండలంలో 35 కేంద్రాలలో పోలింగ్ జరిగినది మండల పరిధిలో 26 కేంద్రాలలో పోలింగ్ జరిగినది. మొత్తంగా 70 నుంచి 75% పోలింగ్ జరిగినట్లు తెలుస్తుంది. ఆత్మకూరు పట్టణంలోని 27 వ పోలింగ్ బూత్ నందు ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండడంతో మరియు వికలాంగులు ఎక్కువగా ఉండడంతో రాత్రి వరకు ఓటింగ్ జరుగుతున్నది. మండల పరిధిలోని కతేపల్లి గ్రామంలో ఈవీఎంలు ప్రారంభంలో మొరాయించడంతో కొంత ఆలస్యంగా ఓటింగ్ ప్రారంభమైనది. లిపోలింగ్ కేంద్రాలను సందర్శించిన అభ్యర్థులులి ఆత్మ కూరు పట్టణం లోని వివిధ పోలింగ్ కేం ద్రాలను వివిధ పార్టీల అభ్య ర్థులు పరిశీలి ంచారు.మధ్యాహ్నం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి ,కాంగ్రెస్ అభ్యర్థి శ్రీహరి పలు పోలింగ్ బూతులను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను మున్సిపల్ కమిషనర్ నాగరాజు ఏర్పాట్లు చేశారు. కేంద్రాలలో మున్సిపల్ సిబ్బంది, బిఎల్వోలు, తెలుగు ఏజెంట్ లు ఉన్నారు. పోలింగ్ కేంద్రాలలో సిసి కెమెరా ల ఏర్పాటు,రికార్డింగ్ ఏర్పాటు చేయడమైనది .పోలీసు బందోబస్తును సీఐ రత్నం పరిశీలించారు.



మండలంలో పోలింగ్ ప్రశాంతం

- పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు
- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పీకే రక్షితమూర్తి
- అంతు పట్టని ఓటరు నాడీ



పెబ్బేరు : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మండలంలో ప్రశాంతంగా జరిగింది.. ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబ స్తును ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు చేరుకొని ఓటు హక్కును వినియోగించు కున్నారు. మండలంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో రాత్రి 7 గంటల వరకు ఓటింగ్ కొనసాగింది. 5 గంటలలోపు పోలి ంగ్ కేంద్రాల్లోకి వచ్చిన ఓటర్లకు ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు.పెబ్బేరు మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ కే రక్షితమూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తం గా పోలింగ్ ప్రశాంతంగా జరిగే ందుకు కట్టుదిట్టమైన ఏ ర్పాట్లు చేశామన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీసు లతోపాటు హోంగార్డులు కేంద్ర బలగాలు సైతం ఏర్పా టు చేశామన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసు కున్నామన్నారు. కేంద్రాల వద్ద ఎన్ని కలు సజావుగా జరిగేందుకు పోలీ సులు కృషి చేయాలని ఆదేశించా మన్నారు. మండలంలోని పలు పోలింగ్ కేంద్రా లను బీఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కూతురు సంద ర్శించి ఓటింగ్ సరళిని అడిగి తెలుసు కున్నారు. మండ లంలో దాదాపు 80శాతం పైగా పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.

అంతు పట్టని ఓటరు నాడీ..

గతంలో జరిగిన ఎన్నికలకు భిన్నంగా ఈసారి ఎన్నికలు జరిగాయి. పోలింగ్ సరళిని బట్టి గెలుపో టము లను అంచనా గత ఎన్నికల్లో వేసే వారు కానీ ఈసారి ఏ పార్టీకి అవకాశం ఉందో అని అంచనా వేసేల కనిపించలేదు. ఓటరు నాడీని అంతుపట్టలేని పరిస్థితి ఈ ఎన్నికల్లో కనిపించింది. ఆయా పార్టీల నాయకులు సైతం అంచనా వేయలేకపోతున్నారు. ఎన్నికల ప్రచారంలో సైతం ఇరు పార్టీల అభ్యర్థుల తరఫున ప్రచారాలకు తిరగడంతో ఎవరు గెలుస్తారని స్పష్టత రావడం లేదు.



వనపర్తిలో 72.60శాతం పోలింగ్



వనపర్తి : తెలంగాణ శాసనసభకు ఎన్నికల కమిషన్ గురువారం నిర్వహించిన ఎన్నికల్లో భాగంగా వనపర్తి నియోజకవర్గంలో 72.60 శాతం పోలింగ్ నమోదయింది. వనపర్తి నియోజకవర్గం లో రెండు లక్షల 65 వేల 662 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల సంఘం నవంబర్ 30న నిర్వహించిన ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 28 రూట్ల వారీగా 296 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రాలకు 20 శాతం అదనపు సిబ్బందితో కలిపి 1800 మందిని ఎన్నికల సిబ్బందిని వినియోగించారు. ఓటర్లను ఆకర్షించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలను అందంగా ముస్తాబుచేసి పలుచోట్ల అలంకరించారు. అందులో ప్రత్యేకంగా దివ్యాంగుల పోలింగ్ కేంద్రం, ఆదర్శ, మహిళ, యువత పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 2023 సాధారణ ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన శాసనసభ ఎన్నికల్లో నూతన ఓటర్ల ఓటు బ్యాంకు మాత్రమే అభ్యర్థుల గెలుపోటములను ప్రభావితం చేయనున్నాయి. ఉదయం ఏడు గంటలకే ప్రారంభమైన పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి యువతీ యువకులతో పాటు వృద్ధులు ఎంతో ఆసక్తిని కనబరిచారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సరళిలో పలువురు ప్రముఖులు, ఎమ్మెల్యే అభ్యర్థులు, జిల్లా ఉన్నతాధికారులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం ఏడు గంటల నుంచి 9 గంటల వరకు 11.50 శాతం పోలింగ్ నమోదయింది. అలాగే ఉదయం 11 గంటల వరకు 24.1 0 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



నియోజకవర్గంలోని వనపర్తి, గోపాల్పేట, పెద్దమందడి మండలాల్లో పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ఓటర్లు బారులు తీరారు. ఉదయం పూట ఓటింగ్ కు కొంత దూరంగా ఉన్న ఓటర్లు మధ్యాహ్నం అయ్యే సరికి పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరి కనిపించారు. అలాగే ఐదు గంటల లోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన ఓటర్లు సాయంత్రం వేళల్లో పెద్దగా ఆసక్తిని చూపలేదు.

ఓటు హక్కు ఉన్న ఓటర్లు ఓటు వేసేందుకు సుదూర ప్రాంతాల నుంచి, ఇతర వ్యవసాయ పనులు ముగించుకొని ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు అధిక మొత్తంలో తరలి రావడంతో మధ్యాహ్నం ఒంటిగంటకు 40.40 శాతానికి చేరుకుంది. ఒంటిగంట నుంచి మధ్యాహ్నం మూడు గంటల లోపు అత్యధికంగా 20 శాతం పోలింగ్ నమోదయింది. వనపర్తి నియోజకవర్గం లో మూడు గంటల లోపు 60.10 శాతం పోలింగ్ నమోదయింది. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన సమయం సాయంత్రం ఐదు గంటల లోపు జిల్లావ్యాప్తంగా 72.60 శాతం పోలింగ్ నమోదయిందని జిల్లా ఎన్నికల అధికారి తేజస్నంద లాల్ పవార్ పేర్కొన్నారు.

బారులు తీరిన ఓటర్లు..





ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా..

- నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డి



తిమ్మాజిపేట : మూడోసారి ముచ్చటగా ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణస్వీకారం చేయబో తున్నారని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. న్నారు.ఎన్నికల పోలింగ్ వార్ వన్ సైడ్‌గా మారిందని, 3న రాష్ట్రమంతా పింకు మయంగా మారబో తుందని మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. గురు వారం మండలంలోని నేరాలపల్లి గ్రామంలో నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డి దంపతులు ఓటును వినియోగించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మర్రి జనార్దన రెడ్డి మాట్లాడుతూ మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలలో మంచి ఆదరణ ఉందని, తెలంగాణ కేసీఆర్ చేతిలో ఉంటేనే ఈ రాష్ట్రం బాగుంటదని, పొరపాటున కాంగ్రెస్ చేతికి పోతే మొండి చేయి చూయిస్తారని అన్నారు. ప్రజలు మళ్లీ కారు గుర్తుకే పట్టం కట్టబోతున్నారని జోష్యం చెప్పారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని,14 సంవత్సరాలు ఉద్యమం చేసి తెచ్చుకున్న రాష్ట్రాన్ని దొంగల చేతిలో పెట్టడానికి ప్రజలు ఇష్టపడరని, తప్ప కుండా తెలంగాణలో ఈ సారి ఎక్కువగా సీట్లు సాధించ బోతున్నామన్నారు. అందులో ఎలాంటి సందే హం లేద న్నారు. 3న తప్పకుండా కారు ప్రభంజనం సృష్టిస్తుందని పేర్కొన్నారు. ఓటింగ్ ఎంత పెరిగితే అన్ని సీట్లు పెరిగే అవకాశం ఉందన్నారు. ముంబాయి, హైదరాబాద్ , కర్ణాటక, రాయచూరు తదితర రాష్ట్రాలలో ఉద్యోగాల్లో చేసుకునే వారు తమతమ గ్రామాలకు చేరుకొని ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. సమా వేశంలో డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘు నందన్ రెడ్డి, ఎంపీ టీసీ దయాకర్ రెడ్డి, సర్పంచ్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఈవీఎంలను.. స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎన్నికల అనంతరం వచ్చిన ఈవీఎంలను బ్యాలెట్ యూనిట్ కంట్రోల్ యూనిట్లను క్రమ పద్ధతిలో తీసుకొని స్ట్రాంగ్ రూమ్‌కు తరలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు.గురువారం ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో తహసిల్దార్‌లు ,టేబుల్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల నుంచి వచ్చిన వీవీ ప్యాట్ , బ్యాలెట్ యూనిట్ కంట్రోల్ యూనిట్లను క్రమ పద్ధతిలో మీకు ఇచ్చిన లిస్టు ప్రకారం చెక్ చేసుకోవాలన్నారు. ఈవీఎం ఓపెన్ చేయకుండా సిరియల్ నెంబరు కరెక్ట్‌గా ఉందా లేదా అన్నది చెక్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఎక్కడైనా మారి ఉంటె తమ దృష్టికి తీసుకురావాలని, మాక్ పోల్ సర్టిఫికేట్ లో 50 ఓట్లు ఏ అబ్యార్థికి ఎన్ని ఓట్లు అని రాసి ఉండాలని , ఎలక్షన్ బుక్ లెట్, 17ఏ ,17 సి ప్రకారం రిజిస్టర్లు అందజేయాలన్నారు. రిజిస్టర్ పోలింగ్ ఆఫీసర్ డైరీ తప్పక రాయాలన్నారు. టేబుల్ ఇన్చార్జిలు తనిఖీ చేసి తీసుకోవాలన్నారు.పీఓ ఇచ్చిన మెటీరియల్‌ను సరిచూసుకొని వారి డిక్లరేషన్ సంతకంతో రాయించుకోవాలన్నారు. అన్ని ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాస్ , ఏ ఓ బద్రప్ప, ఏంఆర్ఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా పరిధిలోని నారాయణ పేట, మక్తల్ శాసనసభ నియోజకవర్గాలలో కొనసాగుతున్న పోలింగ్ పరిస్థితిలను ఓటింగ్ సరళిని నారాయణపేట కలెక్టర్ కార్యాలయ సముదానంలోని కంట్రోల్ రూమ్ ద్వారా వెబ్ కాస్టింగ్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అబ్జర్వర్ అభిషేక్ దేవల్ ,జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎస్పీ యోగేష్ గౌతమ్, సంబంధిత అధకారులు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకున్న.. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ ఆథారిటీ చైర్మన్



గట్టు : మండలంలోని ఆలూరులో 74వ పోలింగ్ కేంద్రంలో గురు వారం తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ (శాట్స్) చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం గ్రామ స్తులతో మాట్లాడి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.